# 5 CDEWs Inaugurated in Rachakonda Commissionerate

**(Capital Information)**

**Hyderabad,** May 23 : Additional DGP Women Safety Wing, Smt. Shikha Goel, IPS., in the presence of Commissioner of Police, Rachakonda D. S. Chauhan, IPS inaugurated the Centre for Development and Empowerment of Women (CDEW) / Family Counselling Centre L B Nagar and launched an outreach van for Awareness Campaigns. Simultaneously 4 CDEWs were inaugurated across the Commissionerate- Uppal by Joint CP Rachakonda V. Satyanarayana IPS., Kushaiguda by DCP (Admin) Smt P. Indira, Meerpet by DCP L B Nagar Smt B. Sai and Pahadisharief by DCP Cyber Crimes Smt. B. Anuradha IPS., and DCP Maheshwaram Ch. Srinivas.

Speaking on the occasion Smt Shikha Goel IPS., stated that under the Safe City Project, for the convenience of women, 26 CDEWs will be opened in the Tri-Commissionerates and in the future every major sub-division will have a CDEW Centre. With inauguration of the 5 CDEWs in Rachakonda, 15 CDEWs are functional and by middle of next month all 26 CDEWswill be functional. Hitherto counselling was done at local PS/ Bharosa centre but counselling is a very professional subject and to get professional help it was decided that counsellors should be appointed, further to bring policing to doorsteps it was decided that centres should be close. Thereby, women need not go to the local PS/Bharosa Centre far away, they should be able to come somewhere close to their house. Hence, it was decided to start CDEWs in the tri-commissionerates. She further stated that Domestic Violence is one of the most under reported crimes not only in India but across the world. Intimate partner Violence is not reported as there is stigma attached and women continue to suffer. With CDEWs in Marital cases, attempt will be made to bring families together and women can seek help under professional guidance. Where there is too much violence or parties cannot be reconciled, cases will be registered and necessary action will initiated as per law. All CDEWs operate in a similar manner with standard forms, SOPs, protocols, under the monitoring of Project Management Unit of WSW of Telangana.










CP Racha konda D.S. Chauhan, IPS., stated that CDEW is a Part of the Safe City Project. A meeting was held with the ADGP Women Safety and Commissioners of Hyderabad, Cyberabad, Rachakonda. It was decided then that the centres should be made functional at the earliest to ensure women empowerment, women protection, women safety, protection from domestic violence / external violence or any type of harassment. Hence, 5 CDEWs were being launched in Commissionerate simultaneously and soon 2 more will launched. He further stated that awareness programs and a short film on Cyber stalking are underway to curtain both on-road or online eve-teasing /harassment. The audio-video van will be used to generate awareness on CDEWs, SHE Teams, Women Safety, online harassment. He reiterated Rachakonda Commissionerate's commitment to ensuring safety of girls and women both online and on-road.

DCP Road Safety i/c Women Safety Ms. Sreebala B, ACP L B Nagar Sreedhar Reddy, ACP SHE Teams Venkat Reddy, SHO L B Nagar Anji Reddy, Inspector Women PS Saroor Nagar Smt Manjula, and Staff participated in the program.

# మహిళల రక్షణ కోసమే సిడిఈడబ్ల్యూ కేంద్రాలు

- మూడు కమిషనరేట్లలో 26 కేంద్రాలు ఏర్పాటు
- భవిష్యత్‌లో సబ్ డివిజన్లలో ఏర్పాటు చేస్తాం
- రాచకొండలో ప్రారంభించిన మహిళా భద్రతా విభాగం ఎడిజి శిఖాగోయెల్




మహిళ రక్షణ కోసమే సిడిఈడబ్ల్యూ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మహిళా భద్రతా విభాగం ఎడిజి శిఖాగోయెల్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సిడిఈ డబ్ల్యూ కేంద్రాలను మంగళవారం ఎడిజి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 26 కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో సబ్ డివిజన్లలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాచకొండలో 5లు ప్రారంభించామని వీటితో ఇప్పటి వరకు 15 ప్రారంభమయ్యాయని తెలిపారు.

- మన తెలంగాణ/సిటీబ్యూరో

# మహిళలకు మరింత వేగంగా సేవలు

- రాచకొండ కమిషనరేట్‌లో ఐదు సీడీఈడబ్ల్యూ కేంద్రాలు
- మహిళా భద్రత, అదనపు డీజీపీ శిఖా గోయెల్




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డీజీపీ శిఖాగోయెల్

సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): మహిళలకు మరింత వేగంగా.. సౌకర్యవంతంగా సేవలందించేందుకు సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 26 సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, అందులో భాగంగా రాచకొండలో ఐదు అందుబాటులోకి తెచ్చామని మహిళా భద్రత, అదనపు డీజీపీ శిఖా గోయెల్ అన్నారు. ఎల్బీనగర్‌లో మంగళవారం (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) కేంద్రాన్ని ఉమెన్ సేఫ్టీ వింగ్ అదనపు డీజీపీ శిఖా గోయెల్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మహిళలకు స్థానిక పోలీస్‌స్టేషన్, భరోసా కేంద్రాలలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ సేవలను మరింత విస్తృతం చేయడంలో భాగంగా, మరింత మంది నిపుణులైన కౌన్సిలర్లను నియమించి సేవలను వేగంగా అందించేందుకు కొత్తగా సీడీఈడబ్ల్యూ కేంద్రాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇవి ప్రతి డివిజన్‌కు ఒకటి ఉండనున్నాయన్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా నమోదవుతున్న నేరాలలో గృహహింస ఒకటని ఆమె తెలిపారు. సీడీఈడబ్ల్యూ కేంద్రాల ద్వారా కుటుంబాలను ఒక చోట చేర్చడానికి ప్రయత్నం జరుగుతుందని, మహిళలు సరైన మార్గదర్శకత్వం, సహాయం ఇక్కడ పొందవచ్చన్నారు. సీడీఈడబ్ల్యూ కేంద్రాలు తెలంగాణ మహిళా భద్రత విభాగం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పర్యవేక్షణలో ఒక క్రమ పద్ధతిలో పనిచేస్తాయని తెలిపారు. సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ.. మహిళా సాధికారిత, మహిళా రక్షణ, మహిళల భద్రత, గృహహింస, బాహ్య హింస లేదా ఇతర ఎలాంటి వేధింపుల నుంచైనా రక్షణ కల్పించేందుకు ఈ కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకే కమిషనరేట్ పరిధిలో ఏకకాలంలో ఐదు కేంద్రాలను ప్రారంభించామని, త్వరలో మరో రెండు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వ్యాన్‌ను ప్రారంభించారు. ఉప్పల్ లో జాయింట్ సీపీ వి.సత్యనారాయణ, కుషాయిగూడలో డీసీపీ (అడ్మిన్) పి.ఇందిర, మీర్‌పేటలో ఎల్బీనగర్ డీసీపీ బి. సాయిశ్రీ, పహాడీషరీఫ్‌లో సైబర్ క్రైమ్స్ డీసీపీ బి.అనురాధ, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ మరో నాలుగు సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, మహిళా భద్రత డీసీపీ శ్రీబాల, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి, షీ టీమ్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమస్యల పరిష్కారానికి సీడీఈడబ్ల్యూ కేంద్రాలు

చర్లపల్లి, మే 23 : కుటుంబ సమస్యలను ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా సత్వరమే పరిష్కరించేందుకు సీడీఈడబ్ల్యూ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర పేర్కొన్నారు. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఎంపవర్‌మెంట్ (సీడీఈడబ్ల్యూ) కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఆమె కుషాయిగూడ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సెలింగ్ కేంద్రాలు ఉపయోగపడుతాయన్నారు. ప్రధానంగా కుటుంబ తగాదాలతో వచ్చే భార్యాభర్తల విషయంలో కేసులు నమోదు చేయకుండా కేంద్రంలోని కౌన్సిలర్ల ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ కౌన్సిలర్లు ప్రేరణ, పూజ, ఎస్సైలు ఉపేందర్ యాదవ్, సాయికుమార్, ప్రసాద్, భద్రయ్య, షఫీతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలూ వేధింపుల్ని మౌనంగా భరించొద్దు

● అదనపు డీజీపీ శిఖాగోయెల్

నాగోలు, న్యూస్‌టుడే: గృహహింసను మౌనంగా భరించవద్దని, సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ఆశ్రయించి సాయం పొందాలని అదనపు డీజీపీ శిఖా గోయెల్.. నగర మహిళలకు సూచించారు. గృహ హింసకు గురవుతున్న మహిళల కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు అవసరమైన సహాయాన్ని అందించేందుకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో మంగళవారం 5 సీడీఈడబ్ల్యూ (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించారు. ఎల్బీనగర్ సీపీ క్యాంపు కార్యాలయం సమీపంలో విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్‌తో కలిసి శిఖా గోయెల్ ప్రారంభించారు. ఉప్పల్‌లో జాయింట్ సీపీ సత్యనారాయణ, కుషాయిగూడలో అడ్మిన్ డీసీపీ ఇందిర, మీర్‌పేటలో ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, పహాడీషరీఫ్‌లో సైబర్‌క్రైమ్ డీసీపీ అనూరాధ, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ చేతులమీదుగా ఆయా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీజీపీ శిఖాగోయెల్ మాట్లాడుతూ... మహిళల సౌకర్యార్థం నగరంలోని 3 కమిషనరేట్ల పరిధిలో 26 సీడీఈడబ్ల్యూ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. ఇంతకాలం స్థానిక ఠాణాల్లో, అతి తక్కువ సంఖ్యలో ఉన్న భరోసా కేంద్రాల్లో మాత్రమే పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించేవారు. కౌన్సెలింగ్ అనేది నైపుణ్యం కలిగిన అంశమని.. నిపుణులైన కౌన్సెలర్లను ఎంపికచేసి శిక్షణ అనంతరం సీడీఈడబ్ల్యూ కేంద్రాల్లో నియమించామని ఆమె తెలిపారు. రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ... సేఫ్‌సిటీ ప్రాజెక్టులో సీడీఈడబ్ల్యూ కేంద్రాల ఏర్పాటు ఓ భాగమన్నారు. కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ శ్రీబాల, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, షీటీమ్స్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి, సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంజుల పాల్గొన్నారు.



ఎల్బీనగర్‌లో సీడీఈడబ్ల్యూ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు డీజీపీ శిఖాగోయెల్

# మహిళల రక్షణ కోసమే సిడిఈడబ్ల్యూ కేంద్రాలు

- మూడు కమిషనరేట్లలో 26 కేంద్రాలు ఏర్పాటు
- భవిష్యత్‌లో సబ్ డివిజన్లలో ఏర్పాటు చేస్తాం
- రాచకొండలో ప్రారంభించిన మహిళా భద్రతా విభాగం ఎడిజి శిఖాగోయెల్



**మన తెలంగాణ/సిటీబ్యూరో:** మహిళల రక్షణ కోసమే సిడిఈడబ్ల్యూ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మహిళా భద్రతా విభాగం ఎడిజి శిఖాగోయెల్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సిడిఈడబ్ల్యూ కేంద్రాలను మంగళవారం ఎడిజి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 26 కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో సబ్ డివిజన్లలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాచకొండలో 5లు ప్రారంభించామని వీటితో ఇప్పటి వరకు 15 ప్రారంభమయ్యాయని తెలిపారు. వచ్చే నెల వరకు 26 కేంద్రాలు పనిచేయనున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మహిళలు, స్థానిక పోలీస్ స్టేషన్లలో లేదా భరోసా కేంద్రాల్లో కౌన్సెలింగ్ జరిగేదని, పోలీసింగ్‌ను ప్రజల ఇంటి వద్దకు తీసుకురావడానికి కేంద్రాలను స్థానికంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇక నుంచి బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్లకు వెళ్లనవసరం లేదని, సిడిఈడబ్ల్యూ కేంద్రాలకు రావచ్చని అన్నారు. భాగస్వాముల వద్ద ఎదురయ్యే హింసను మహిళలు బయటికి చెప్పడంలేదని అన్నారు. కేంద్రాల ద్వారా కుటుంబాలను ఒకచోట చేర్చడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ కమిషనరేట్‌లో ఏకకాలంలో 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో మరో రెండు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. బహిరంగా, ఆన్‌లైన్ స్టాకింగ్‌పై అవగాహన కార్యక్రమాలు, షార్ట్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. సిడిఈడబ్ల్యూ కేంద్రాలు, షీటీమ్స్ బృందాలు, మహిళల భద్రత, ఆన్‌లైన్ వేధింపులపై అవగాహన కల్పించేందుకు ఆడియో, వీడియో వ్యాన్ ఉపయోగించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో డిసిపి శ్రీబాల, ఎసిపి శ్రీధర్‌రెడ్డి, ఎసిపి వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు అంజిరెడ్డి, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.